రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



### ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కావాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

రాబోవు అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం తన చాంబర్‌లో వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన సెక్టోరల్ అధికారులు, తహసీల్దారులు, పోలీసు అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెక్టోరల్ అధికారులు అందరూ వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని అలాగే తక్కువ శాతం పోలింగ్ అయ్యే పోలింగ్ కేంద్రాలను 90శాతం వరకు పోలింగ్ అయ్యే పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదికను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన తహసీల్దారులు, పోలీసు అధికారులు, సెక్టోరల్ అధికారులుగా ఎంపికైన వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.



శంషాబాద్ మండలంలోని పెద్దతుప్ర గ్రామంలోని మరియా సదన్ వృద్ధాశ్రమంలో మంత్రి కెటిఆర్ కుమారుడు హిమాన్షు పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరానికి హిమాన్షు హాజరై వృద్ధులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి

## - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



ధర్నాలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్



మున్సిపాలిటీ కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు కెసిఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, జూలై 12, (ప్రభాతవార్త) :**
మొదటి నుంచి రైతుల పక్షపాతిగా పనిచేసిన పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడురేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలని వక్రీకరించి విషప్రచారం చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మండి పడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అవలంభిస్తున్న తీరుకు నిరసనగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కేంద్రం వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆందోళనలు రాస్తారోకో, ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... కేసీఆర్ సర్కారు విద్యుత్ కొనుగోలులో ఎన్ని కుంభకోణాలు చేసిందో అన్ని వెలికితీస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరును వక్రీకరించి బీఆర్ఎస్ మంత్రుల ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, నోరు అదుపులో పెట్టుకోవాలని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి పనిచేస్తుందన్నారు. అసలు రైతులకు రుణమాఫీ చేయలేని ఈ కేసీఆర్ సర్కారుకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు. విద్యుత్ కొనుగోలులో కుంభకోణాలు జరగకపోతే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి చేగూరు శివారులో ఉన్న మద్దూరు వద్ద 120 ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా సంపాదించారని ఆయన ప్రశ్నించారు. ఎంత కష్టపడితే 120 ఎకరాలు సంపాదించాడని ఇంత అక్రమ అస్తి ఎలా వచ్చిందని ఆయన నిలదీశారు. ఫామ్‌హౌస్ నిర్మాణానికి తమ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున మట్టిని తరలించి నిబంధనలు తుంగలో తొక్కిన విద్యుత్ శాఖ మంత్రి ఆస్తులపై ప్రత్యేక విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, రఘు, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, సుదర్శన్, పుల్లారెడ్డి, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, మహిళా నాయకురాలు నాగమణి, యూత్ కాంగ్రెస్ అందెమోహన్, ముబారక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం మండలంలో...**

**ఇబ్రహీంపట్నం, జూలై 12, ప్రభాతవార్త:** ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ సిద్దాంతం...రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఉచిత విద్యుత్ విషయంలో తానాలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎన్నారైల సమావేశంలో మాట్లాడిన మాటలను వక్రీకరించినందుకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు కెసిఆర్ దిష్ట బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యుత్ కొనుగోళ్ళ విషయంలో కెసిఆర్ కుటుంబం అవినీతికి పాల్పడిందని మాట్లాడిన మాటలను వక్రీకరించి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వరని కెటిఆర్ ప్రచారం చేయడం సిగ్గుచేటని వాఖ్యానించారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి భూపతిగళ్ల మహిపాల్, చిలుక మధుసూదన్‌రెడ్డి, బింగి దేవదాస్ గౌడ్, కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు అకుల ఆనంద్, కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మంఖాల దాసు, కొంద్రు ప్రవీణ్, పాండు రంగారెడ్డి, బోసుపల్లి వీరేష్, సబ్బురు పాండు, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ద్రోహి రేవంత్‌రెడ్డి

**-ప్రతి రోజు డబ్బులు వసూలు చేయడమే ఆయన పని**
**-ఎన్నికల ముందు డబ్బులు బిచ్చమెత్తుకోవడానికి అమెరికాకు వెళ్లాడు**
**-రైతులకు మూడు గంటల కరెంట్ సరిపోతుందనడం దారుణం**
**-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి**

**మేడ్చల్, జులై 12. ప్రభాతవార్త :**
వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ అవసరం లేదని మాట్లాడిన రేవంత్‌రెడ్డి రైతుల ద్రోహి అని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పార్టీ అదిష్టాన పిలుపు మేరకు మేడ్చల్‌లో బిఆర్ఎస్ పార్టి ఆధ్వర్యంలో బుధవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను అంబేద్కర్ విగ్రహం వద్ద దగ్దం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఓ బట్టెబాజ్, బ్లాక్‌మేయిలర్ అని, ఆయన పని రోజు డబ్బులు వసూలు చేయడమే తప్ప చేసేదేమి లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు డబ్బులను బిచ్చమెత్తుకోవడానికి అమెరికాకు వెళ్లిన ఆయన ఓ దొంగ అని అన్నారు. రైతులకు మూడు గంటల కరంట్ ఇస్తే సరిపోతదనె పెద్ద మాట మాట్లాడుతాడా, ఆయన రైతు బిడ్డానా, రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తా అని ప్రశ్నించారు. మాట్లాడే పద్దతి కూడ తెలువని ఆయన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అయినంత మాత్రాన ముఖ్యమంత్రి అయినట్లు ఫీలవుతున్న ఓ పెద్ద తోపు అని అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ 9 సంవత్సరాలుగా కండ్లళ్ల ఒత్తులు వేసుకుని కాళేశ్వరం కట్టి సాగు, తాగు నీరు అందిస్తున్నారని, రైతులకు 24 గంటల ఉచిత కరంట్ సరఫరా చేస్తూ రైతులను ఆదుకుంటున్నారని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణలో మూడ లక్షల మెట్రిక్ టన్నుల పంట పండిందంటే అని సీఎం కేసీఆర్ సాకారంతోనె సాద్యమైందని అన్నారు. గతంలో 10 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో సాగు నీరు గాని, 24 గంటల వ్యవసాయి ఉచిత కరంట్ గాని ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశాడు. కాంగ్రెస్ హయంలో దేశమంతా దివాలా తీసిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై 13 నెలలు పాటు రైతులు ఉద్యమం చేస్తే పార్లమెంట్‌లో ఏ ఒక్కనాడు కూడ మాట్లాడని దద్దమ్మ రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో కాంగ్రెస్ దివాలా తీసింది, బిజెపి దివాల కాబోతోందని, 70 సంవత్సరాలు కేంద్రంలో పాలించిన ఆ పార్టీలు రైతులకు ఎలాంటి మేలు చేయలేదన్నారు. రెండు పార్టీలు రైతుల ద్రోహి పార్టీలేనని చెప్పాడు. రాబోయేది కిసాన్ సర్కారేనని సీఎం కేసీఆర్ దేశమంతా తిరుగుతున్నాడని తెలిపారు. బిఆర్ఎస్ రోబోతోందని ఖబర్దార్ రేవంత్‌రెడ్డి, చాలెంజ్ చేస్తున్నా రాష్ట్రంలో మరోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తామని సలాల్ విసిరారు. వారు రైతులను మోసం చేసింద్రు, నీరు ఉన్నా నీరు అందివ్వలేదని, కరంట్ ఉన్నా సరఫరా చేయలేదని ఆరోపించారు. వాపును చూసి బల్పు అనుకుంటున్న మీరు మీ దమ్మును చూపించాలని, పది మంది ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు చెప్పాలని చాలెంజ్ చేశారు. ఈ ఎన్నికల్లో డిపాజిట్లు కూడ రావని, రేవంత్‌రెడ్డి తన ఎంపికి, పిసిసి పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశమంతా తెలంగాణ వైపు చూస్తున్నదని, రైతులను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌పై బురద జల్లి చెడ్డపేరు తీసుకురావాలని కుట్ర చేస్తున్నారని అన్నాడు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబందు అధ్యక్షుడు నందారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, మున్సిపల్ చైర్మన్‌లు దీపిక నర్సింహరెడ్డి, లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, నర్సింహరెడ్డి, రణదీప్‌రెడ్డి, విష్ణుచారీ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్దం చేస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

# తలకొండపల్లికి జూనియర్ కళాశాల మంజూరు

**-విద్యార్థుల ఏండ్ల కల నేరవేర్చిన ప్రభుత్వం**
**-విద్యా,వైద్యానికి పెద్దపీట వేస్తున్న సిఎం కెసిఆర్**
**-తలకొండపల్లిలో విలేఖర్ల సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**తలకొండపల్లి జూలై12,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల విద్యార్థుల కళ ఎట్టకేళ్లకు నేరవేరింది. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడి విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళశాల లేక దూర ప్రాంతాలకు వెళ్ళ అనేక ఇబ్బందులకు గురయ్యేవారు వారి కళళను నిజం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తలకొండపల్లి మండల కేంద్రానికి సొంతంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిఓ ఎమ్ ఎస్ నెం 123/23 ద్వారా మంజూరీ చేసినట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలిపారు. బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల ప్రధానోపాధాయులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు మంజూరు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2018 ఎన్నికల సందర్భంగా ఆమనగల్లుకు వచ్చిన సిఎం కెసిఆర్ ఇక్కడ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని తలకొండపల్లికి జూనియర్ కళాశాల, ఆమనగల్లు , కల్వకుర్తి డిగ్రి కళాశాలలు, ఆమనగల్లుకు పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేశారన్నారు. అదే విధంగా ఆమనగల్లు మండల కేంద్రంలో అగ్రికల్చర్ ఎడి కార్యాలయంను ముఖ్యమంత్రి చొరవతో మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఎపిలో 136 గురుకుల పాఠశాలలు ఉంటే తెలంగాణలో అదనంగా 1001 గురుకుల పాఠశాలలు, దళిత గిరజన , బిసి , మైనార్టీ బాలికలకు 600 కస్తూర్బా గాంధీ పాఠశాల్లో అప్‌గ్రేడ్ చేసి జూనియర్ కళాశాలులుగా అప్‌గ్రేడ్ చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని 26వేల ప్రభుత్వ స్కూల్‌లో 7300 కోట్ల రూపాయలతో పాఠశాలలో వసతులు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో 6 మెడికల్ కళాశాలలు ఉంటే అదనంగా 33 మెడికల్ కళాశాలలు మంజూరీ చేశారన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని 324 స్కూల్లో మనబడి కింద 108 పాఠశాలలకు 60 కోట్లలో అదనపు గదులు మంజూరీ చేసినట్లు చెప్పారు. కల్వకుర్తి పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్‌లో ఇంటర్ విద్య ప్రవేశపెట్టామని, 10 ఏకరాలో కేంద్ర మోడల్ డిగ్రి కళాశాల, వెల్దండాలో జిల్లా స్థాయిలో పాఠశాలలో 25 కోట్లతో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లులో ఆర్‌డిఓ ఆఫీసు, సబ్ రిజిస్ట్రార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ , అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాల ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ , జిల్లా కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహెమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రైతు కమిటీ అధ్యక్షుడు నర్సింహ్మా, బిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్, ప్రధానోపాధ్యాయులు భాగవన్ రెడ్డి, శంకర్ సర్పంచ్‌లు రమేష్, క్రిషన్ నాయక్, రాములు, జగ్గి దశరథ్, శ్రీశైలం, ఉప సర్పంచ్ తిరుపతి, నాయకులు రమేష్ నాయక్, రాజేందర్ రెడ్డి, బాల కుమార్, శివశంకర్ రెడ్డి, మల్లేష్, స్వామి, రమేష్, జిల్లా కృష్ణయ్య, నూకం శేఖర్ మల్లేష్, అంజి, సజ్జుపాష మల్లేష్ యాదవ్, సత్యం ముదిరాజ్, జగన్ రెడ్డి, వెంకటయ్య, సత్య నారాయణ, గణేష్, పిటి మల్లేష్, లక్ష్మీకాంత్ గౌడ్, శంకర్ నాయక్, రవి నాయక్, తదితరులు ఉన్నారు.

## గోలిని వరించనున్న కమిషన్ చైర్మన్ పదవి?

**-దాదాపు ఖారారు...గవర్నర్ వద్ద ఫైలు -శుభాకాంక్షలు తెలిపిన కీలకమంత్రి**



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గోలి శ్రీనివాస్‌రెడ్డి (ఫైల్ ఫోటో)

**ఆమనగల్లు, జూలై12, ప్రభాతవార్త:**
తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్, కల్వకుర్తి నియోజకవర్గ కీలక నేత గోలి శ్రీనివాస్‌రెడ్డి సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దశాబ్దాల కాలంగా ఆయన పార్టీకీ చేస్తున్న సేవలకు గుర్తింపుగా గోలికి రాజ్యాంగబద్ధమైన కమీషన్ హోదా పదవిని కట్టబెడుతూ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ ఆహార భద్రత కమీషన్ చైర్మన్ పదవికి గోలి శ్రీనివాస్‌రెడ్డి పేరును సిఫారసు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపినట్లు విశ్వసనీయ సమాచారం. 5మంది సభ్యులు గల కమీషన్ చైర్మన్ పదవి ఐదేళ్ళపాటు ఉంటుంది. రాజ్యాంగపదవి కావడంతో చైర్మన్ హోదాలో రాజకీయాలకు అతీతంగా సేవలు నిర్వర్తించవలసి ఉంటుంది. కాగా రాష్ట్ర కీలకమంత్రి గోలికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలపడంతో ఆయన ఎంపిక దాదాపు ఖరారు అయినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. గోలి శ్రీనివాస్‌రెడ్డికి నియోజకవర్గంలో అజాత శత్రువుగా పేరుంది. నేతలకతీతంగా ఆయన పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నారు. పదవులు దక్కకపోయినా నిరుత్సాహం చెందకుండా దాదాపు రెండు దశాబ్దాలుగా పార్టీకీ సేవలందిస్తూ వస్తున్నారు. గోలికి కమీషన్ చైర్మన్ పదవి వరిస్తుందనే వార్తలు బయటకు పొక్కడంతో అన్ని వర్గాల ప్రజలలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు ప్రారంభం

**కొడంగల్, జూలై 12ప్రభాతవార్త**
పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలు భక్తుల కోలాహలం మధ్య వైభవంగా ప్రారంభమైయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుసంధానంగా కొనసాగుతున్న ఆలయంలో టీటీడీ ఆలయంలో మాదిరిగానే నిత్య పూజలతో విరాజిల్లుతున్న కొడంగల్ శ్రీవారి ఆలయంలో వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం శ్రీవారి పవిత్రోవాలు టీటీడీ అర్చక బృంధం అధ్వర్యంలో బుధవారం నుంచి ఈనెల 15 వరకు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పవిత్రోత్సవాల్లో భాగంగా మొదటిరోజు బుధవారం సాయంత్రం వైభవంగా అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వేళల్లో స్వామివారికి విశేష అలంకరణలతో ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి బస్టాండ్ సమీపంలోని పారువేట మండపానికి ఊరేగించారు. స్వామివారి ఊరేగింపులో మహిళల కోలాటాలు, మంగళ వాయిద్యాల మధ్య వైభవంగా కొనసాగింది. పారువేట మండపంలో శ్రీ విష్వక్సేనుల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుట్టమన్ను సేకరించి మృత్సంగ్రహనం భూమాతకు పూజలు చేశారు. సేకరించిన పుట్టమన్నును తలపై పెట్టుకున్న అర్చకులు ఆలయ ప్రాకారంలో శ్రీవారి ఆలయం చుట్టూ నాలుగు మాడ వీధుల్లో ప్రదక్షిణలతో తిరువీధి ఉత్సవం నిర్వహించారు. అనంతరం పుట్టమట్టిని స్వామివారి ఆలయంలోకి తీసుకువచ్చి అందులో నవధాన్యాలను చేర్చి యాగశాలలో మట్టి పాత్రలో మొలకెత్తించే అంకురార్పణకు అర్చకులు శ్రీకారం చుట్టారు. అనంతరం స్నపనతిరుమంజనం, పవిత్ర ప్రతిష్ట తదితర పూజలు నిర్వహించారు. పవిత్రోత్సవాలకు కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాగంణంలో భక్తులతో కిటకిటలాడుతు గోవింద నామస్మరణలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, రత్నంలతో పాటు ఆలయ ఈఓ బాల్‌రాజ్, బాలప్రకాష్, మురారి వశిష్ట పాల్గొన్నారు.



మహిళల కొలాటాల మధ్య స్వామివారి ఊరేగింపు

# అనంతగిరి తెలంగాణ ఊటీగా పిలువబడుతుంది

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
వికారాబాద్‌లో ఉన్న అనంతగిరి తెలంగాణ ఊటీగా పిలువబడుతుందని, ఇది హైదరాబాద్‌కు అతీ సమీపంగా ఉన్నందున ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో స్వదేశ్ దర్శన్‌లో భాగంగా డిస్టినేషన్ ప్రాజెక్టు కింద అనంతగిరి అభివృద్ధిపైఔ యల్అండ్ టి ఇంజనీర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అనంతగిరిని టూరిజం పాయింట్‌గా అభివృద్ధి పరిచేందుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనంతగిరి అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ కింద ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలో అనే అంశంపై సమావేశంలో చర్చించడం జరిగింది. ఇందులో భాగంగా అనంతగిరిలో ఈకో పార్క్, వాకింగ్ ట్రాక్, దేవాలయ అభివృద్ధి వచ్చే పర్యాటకులకు వసతి, పార్కింగ్ సౌకర్యం , రెస్టారెంట్ , పిల్లలకు ఆటస్థలం , నేటి సదుపాయం తదితర అంశాల ఏర్పాట్లపై చర్చించడం జరిగినదిఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి హనుమంత రావు, ఇరిగేషన్, ఈఈ జెప్సి నాథ్, ఎల్అండ్‌టి సంస్థ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రేమ విఫలమై విద్యార్థి ఆత్మహత్య

**శంకర్‌పల్లి, జూలై 12 ప్రభాతవార్త:** ప్రేమ విఫలమై ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శంకర్‌పల్లి నుంచి చిన్న శంకర్‌పల్లి మధ్య ఉన్న రైల్వే ట్రాక్ హోమ్ సిగ్నల్ వద్ద జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన కురుమ మహేష్ (21) మల్లారెడ్డి యూనివర్శిటీలో అగ్రికల్చర్ బిఎస్సీ చదువుతున్నాడు. బుధవారం శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని లింగంపల్లి హోం సిగ్నల్ వద్ద తన అన్నకు వాట్సాప్ లైవ్‌లో ఫోన్ చేసి తాను దివ్య అనే అమ్మాయిని ప్రేమించానని, తనను ఆ అమ్మాయి మోసం చేసిందని చెప్పాడు. అందుకే బతకలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని, అమ్మా నాన్నను జాగ్రత్తగా చూసుకోమని లైవ్‌లో చెప్పి గూడ్సు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సమాచారం అందుకున్న శంకర్‌పల్లి రైల్వే సిబ్బంది అరబి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## స్వచ్ఛసర్వేక్షన్ 2023లో జిల్లాను ముందు వరుసలో ఉంచండి

**- అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూలై 12, (ప్రభాతవార్త) :**
స్వచ్ఛ సర్వేక్షన్ 2023 పోటీలలో రంగారెడ్డి జిల్లాను జాతీయ స్థాయిలో ముందుండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్ సంబంధిత అధికారులకు ఎంపీడీఓలకు పిలుపునిచ్చారు. బుధవారం జూమ్ మీటింగ్ ద్వార జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ జడ్పీ సీఈఓ, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ సురేష్, ఇఫ్సాస్ సంస్థ ప్రతినిధి వివేక్ స్వచ్ఛసర్వేక్షన్ ఆన్లైన్, ఆఫ్‌లైన్ పరిశీలన వివరాలను వివరించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో తడి పొడి చెత్త వేరు చేయుట, సేకరణ, షెడ్ వినియోగము ఎరువుల తయారీ, ప్లాస్టిక్ తగ్గింపు, మరుగుదొడ్ల వినియోగం చేతుల పరిశుభ్రత అన్ని సంస్థలలో మరుగుదొడ్ల సౌకర్యం, ఇంకుడు గుంతల ఏర్పాటు తదితర విషయాలపై వివరిస్తూ ఎంపీడీఓలు, ఎంపీఓలు నిరంతరం పర్యావేక్షించాలని సూచించారు. సంపూర్ణ పారిశుధ్యం, సమగ్ర ఆరోగ్యానికి నాంది అని తెలియజేస్తూ జులై 15 నుంచి జరిగే స్వచ్ఛత పరిశీలన సమయాత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ దిలీప్‌కుమార్, డీఆర్డీఏ పీడీ ప్రభాకర్, డీపీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓలు, ఎంపీఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్, తదితరులు

## మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్‌తో ఆర్థిక ఇబ్బందులు



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు మధ్యాహ్నభోజన కార్మికులు ధర్నా చేసిన దృశ్యం, పాల్గొని మద్దతు తెలిపిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 12, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలుకు నిధులు సకాలంలో అందక మధ్యాహ్న బోజన కార్మికులు, నిర్వాహకులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ నిధులు విడుదల చేయాలని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ మధ్యాహ్న బోజనం పథకం కార్మికుల యూనియన్, సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగ మధ్యాహ్న భోజన కార్మికులు ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగ వారికి మద్దతు పలికిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజనం వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలు పెంచాలని, వారిని రెగ్యులర్ చేయాలని, మెస్‌చార్జీల బడ్జెట్ కూడ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగ ఉంటుందన్నారు. కలెక్టరేట్ ముట్టడి కాదు ప్రగతి భవన్‌ను ముట్టడిస్తే బాగుంటుందని ఆయన అన్నారు. మిడ్ డే మిల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉన్ని కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బకాయిల ప్రభుత్వంగ మారిందని, విద్యా, వైద్య రంగానికి కేటాయించాల్సిన బడ్జెట్‌ను అరకొర నిధులను విదుదల చేస్తూ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాల్లో పేదపిల్లలకు మధ్యాహ్న బోజనం కార్మికులు తమ స్వంత పెట్టుబడితో వంట చేసి పెడుతున్నప్పటికీ వారికి చెల్లించాల్సిన బిల్లులు నెలల తరబడిగా పెండింగ్‌లో పెట్టటం ఎంత వరకు సబబు అని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవవేతనాన్ని 3వేల రూపాయలు పెండింగ్ ఏరియర్స్‌తో కలిపి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా సిఐటియు కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగ మూడు రోజుల నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు టోకెన్ సమ్మెను నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవటం దారుణమన్నారు. జిల్లాలోనే 59లక్షల రూపాయల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెను ఉదృతం చేస్తామని ఆయన అన్నారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.నర్సింగ్ రావు, మధ్యాహ్న భోజనం నాయకురాలు ప్రేమలత, భాగ్య, విజయలక్ష్మి, శంకరమ్మ, శ్రీనివాస్, హేమలత, వారితో పాటు మద్దతు పలికిన ఉమ్మడి శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు బి.జైపాల్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, హరిగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి బ్యాచ్‌మెట్ల ఆర్థిక సహాయం



హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి నగదును అందజేస్తున్న పోలీసు అధికారులు.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూలై 12, (ప్రభాతవార్త) :** ఎయిర్పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలో పనిచేస్తూ గత నెల 21న అనారోగ్యంతో చనిపోయిన పి.ఆశోక్‌వర్ధన్ హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి 2000వ సంవత్సరానికి చెందిన తోటి బ్యాచ్ హెడ్ కానిస్టేబుళ్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బ్యాచ్ తమ వంతుగా రూ.2లక్షల 45వేల 525 రూపాయలను బుధవారం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర చేతుల మీదుగా ఆశోక్‌వర్ధన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... మృతి చెందిన హెడ్‌కానిస్టేబుల్ ఆశోక్‌వర్ధన్‌కు సంబంధించిన బెనిఫిట్స్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సైబరాబాద్ పోలీసు అధికారులకు సూచించారు. హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశోక్‌వర్ధన్ భార్య చంద్రకళ, పిల్లలు సుజన్, సంజన, తోటి బ్యాచ్‌మెంట్స్ శ్రీనివాస్, సత్తయ్య, వెంకటేష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్, భద్రారెడ్డి, కోశాధికారి జి.మల్లేషం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.కరుణాకర్‌రెడ్డి, జి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కొరకు దరఖాస్తుల స్వీకరణ



.పోచారం సద్భావన్ టౌన్‌షిప్‌లో ఓటు హక్కు నమోదు కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ సురేశ్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 12, ప్రభాతవార్త:** పోచారం సద్భావన్ టౌన్‌షిప్ నివాసులందరు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం సద్భావన్ టౌన్‌షిప్‌లో ఇటీవల వేలం పాటలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఓటు హక్కు నమోదు కొరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీంతో మున్సిపల్ అధికారులు బుధవారం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి ఓటు హక్కు నమోదు కొరకు దరఖాస్తులు స్వీకరించారు. 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటు హక్కు కొరకు ఫారం నెంబరు 6, 7, 8 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు కమిషనర్ అగ్ర సురేశ్, స్థానిక నాయకులు సామల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

**కీసర, జులై12, ప్రభాతవార్త:**

విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కరీంగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఎపిరోక్ మైనింగ్ ఇండియా లిమిటెడ్ ప్రొడక్ట్ కంపెనీ చర్లపల్లి వారి ఆధ్వర్యంలో స్కూల్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, అధిక సంఖ్యలో ఉత్తీర్ణులై గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు. క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ఎపిరోక్ మైనింగ్ సాధనాలను తయారుచేస్తుందన్నారు. సిఎస్ఆర్ కార్యక్రమాల కింద నిరుపేదలకు వివిద సామాజిక కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిరోక్ కంపెనీ ప్రతినిధులు సోమేశ్వర్‌రావు, యూనియన్ ఆఫీస్ బేరర్లు బివి సత్యానారాయణ, పవన్‌కుమార్, సిఎస్ఆర్ కమిటీ సభ్యులు శివకుమార్, సోమనాథ్ పాధి, ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ మహేష్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్‌ను పునరుద్దరించాలి

**కీసర, జులై12, ప్రభాతవార్త:**

పాత పెన్షన్ పునరుద్దరణ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీం ఉద్యోగ సంఘం ఈ నెల 16వ తేదీ నుండి తలపెట్టిన సంకల్ప రథయాత్రకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జున్, ప్రధాన కార్యదర్శి రవూఫ్ గార్లతో కలిసి మేడ్చల్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వివిద రాష్ట్రాలు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించడం జరిగిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఈ రాష్ట సీఎం 2014 తర్వాత నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఆ విధంగా చేయకపోతే ఆగస్టు 12న తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి కూడా పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతూ చెప్పడం జరిగింది. సంకల్ప రథయాత్ర కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఉపాధ్యాయుల బదిలీలు వెంటనే చేపట్టాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు.

## గౌడవెల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు

**మేడ్చల్, జులై 12. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో మేడ్చల్ 8వ మెట్రోపాలిటిన్ కోర్టు న్యాయమూర్తి లావణ్య, 10 వ మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తి పార్థసారథిలు పాల్గొని చట్టాలపై న్యాయ సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్‌రెడ్డి, మాజి అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, న్యాయవాదులు దశరథ, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, కిరణ్‌కుమార్ గౌడ్, నరేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు సదానందగౌడ్, జ్యోతి ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శివకుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### సౌకర్యం అందించడంతో అనుభవం మెరుగుపడుతుంది

శామిర్ పేట జులై12, ప్రభాతవార్త : ఆటోమొబైల్ బ్రాండ్ ఎంజి మోటార్ ఇండియా అధునాతన డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ లెవెల్ 2తో కొత్తగా అభివృద్ధి చేసిన వేరియంట్ జడ్ఎస్ ఈవీని ప్రత్యేక పరిమితకాలపు ధర రూ. 27.89 లక్షలకు విడుదల చేసింది అటానమస్ లెవెల్ 2 అడాస్ ఫీచర్ల సెట్ వివిధ డ్రైవింగ్ పరిస్థితులలో సహాయాన్ని నియంత్రణను, సౌకర్యాన్ని అందించడం ద్వారా డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తుందని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తయారు చేసిన ఎస్‌యువి చక్కని ఆన్ రోడ్ రూపాన్ని డ్రైవింగ్ సౌలభ్యంతో పాటు విలాసంతమైన ఖరీదైన ఇంటీరియర్స్‌ను అందిస్తుందని వెల్లడించింది.



రైతులకు ఇచ్చే కరెంటుపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ మున్సిపల్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం.



అలియాబాద్ చౌరస్తా వద్ద రాజీవ్‌రహదారిన రాస్తారోకో చేసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

# బిఆర్ఎస్ నిరసనలు...రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 12, ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతులకు సరఫరా చేసే ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అన్నోజిగూడలో బుధవారం బీఆర్ఎస్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మదగ్ధం చేసి నిరసన తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు సరిపడా కరెంటును 24 గంటల పాటు సరఫరా చేస్తుండగా కాంగ్రెస్ నాయకుడు కేవలం మూడు గంటలే ఇస్తే సరిపోతుందని చెప్పడం రైతుల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధిని తెలుపుతుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలోని సంస్కృతి టౌన్‌షిప్ రోడ్డులో భూగర్భవంతెన వద్ద బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ విధానాలే ప్రజావ్యతిరేక విధానాలయని అన్నారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి మరోసారి కర్రుకాల్చివాత పెడుతారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి ఎన్. శేఖర్ ముదిరాజ్, మున్సిపల్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు బి. జగన్‌మోహన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, సుర్వీ రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు మందాడి నరేందర్ రెడ్డి, ప్రశాంత్, మోటుపల్లి శ్రీనివాస్, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, లక్ష్మన్ నాయక్, సామల బుచ్చిరెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట, జూలై 12, ప్రభాతవార్త :** అలియాబాద్ చౌరస్తా వద్ద (రాజీవ్ రహదారిన) బిఆర్ఎస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద శామీర్‌పేట, మూడుచింతలపల్లి రెండు మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొని రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి నాయకత్వంలో శామీర్‌పేట, మూడుచింతలపల్లి రెండు మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, జి.మల్లేశ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. సిఎం కెసిఆర్ రైతులకు ఇబ్బందులు కలుగకుండ 24గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందిస్తుంటే, ఉచిత విద్యుత్ ఇవ్వద్దని, మూడు గంటలు ఇస్తే చాలు అంటావా అంటూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగ పనిచేస్తుందని, రైతులకు అండగ ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వారితో పాటు శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్. మధుకర్‌రెడ్డి, ఆ రెండు మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, జి.మల్లేశ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు సతీష్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు గుర్క కుమార్‌యాదవ్, ఎస్.మోహన్‌రెడ్డి, జామ్ రవి, విష్ణువర్ధన్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మండల రైతు కన్వీనర్ కె.కృష్ణారెడ్డి, పలువురు రెండు మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



మేడ్చల్ పారిశ్రామిక వాడలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ నేతలు



తుర్కపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన దృశ్యం

**మేడ్చల్, జూలై 12. ప్రభాతవార్త :** వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ పేరుతో రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తున్నదని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. పార్టి అదిష్టానం పిలుపు మేరకు మేడ్చల్ పారిశ్రామిక వాడలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రైతులకు నాడు 8 గంటల నాణ్యమైన ఉచిత కరంట్‌ను అందించిందని, నేడు 24 గంటల ఉచిత కరంట్ పేరుతో రైతులను తెలంగాణ ప్రభుత్వం మోసం చేస్తూ 8 గంటలే సరఫరా చేస్తున్నదని ఆరోపించాడు. ఉమ్మడి రాష్ట్రంలో పాలన సాగించిన కాంగ్రెస్ ఏనాడు మోసపూరితంగా వ్యవహరించలేదని, కాంగ్రెస్ పార్టి అంటే రైతుల పార్టి అని, రైతులకు అండగా ఉంటుందని తెలిపాడు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొంది రాష్ట్రంలో రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తుందని అన్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు రమణారెడ్డి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్, గౌడవెల్లి సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, నాయకులు బాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మురళిగౌడ్, సంజీవరావు, బుషి, బిపిటి రాజు. హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట మండలంలో...**

**శామీర్‌పేట, జూలై 12, ప్రభాతవార్త :** తుర్కపల్లిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ నాయకులు సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బుదవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేసి సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగ కాంగ్రెస్ నాయకులు పలువురు మాట్లాడుతూ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు, పలువురు బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ప్రజలను మోసం చేయటానికి మసిపూసి మారెడు కాయ అన్నట్లు మాటలు మాట్లాడటం సరికాదని, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించి చెప్పటం సరైన పద్దతి కాదని హెచ్చరిస్తూ తిరిగి ఇలాంటి చర్యలకు పూనుకుంటే ప్రతి చర్యలు తప్పవని అన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో మాటలను వక్రీకరించి మాట్లాడటం శోచనీయమని రాష్ట్ర కిసాన్‌సెల్ ప్రధాన కార్యదర్శి జీడిపల్లి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు గాదె వెంకటేశ, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊరెడి వెంకటేశ, గ్రామ శాఖ అధ్యక్షులు జి.రాజయ్య, వార్డు మెంబర్ ఉప్పల చంద్రారెడ్డి, నాయకులు ఆర్. మహేందర్, జి.శ్రావణ్‌కుమార్, వి.భూపాల్, ఎన్.మహేశ్, వి.కుమార్, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**..కొల్తూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు సిఎం దిష్టిబొమ్మ దగ్ధం**

మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ నాయకులు సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపట్ల కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేసి సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సత్యాగ్రహ దీక్షను నీరుగార్చటానికి కాంగ్రెస్‌పై బురద జల్లేందుకే బిఆర్ఎస్ ఉచిత విద్యుత్ అంశాన్ని తీసుకవచ్చిందని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ నిరసనలు తెలిపారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై మంత్రులు, బిఆర్ఎస్ నాయకులు చేసిన తీరును తీవ్రంగ ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు ఎన్.శిల్పయాదగిరి, నాయకులు జైపాల్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, బి.జగన్నాథం, డి.వెంకటేశ, దామోదర్‌రెడ్డి, భస్వరెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అబద్దాల కోరు ప్రభుత్వం

**-టిపిసిసి కిసాన్ సెల్ రాష్ట ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి**




మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతున్న టిపిసిసి కిసాన్ సెల్ రాష్ట ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్‌రెడ్డి, పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ, పలువురు నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 12, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ (ప్రభుత్వం) అబద్దాల కోరు అని, వ్యవసాయానికి విద్యుత్ 24గంటలు ఇస్తామని చెప్పి, ఇచ్చె 10గంటలు సరఫరా కూడ కోతలు లేకుండ నిరంతరం ఇవ్వటం లేదని టిపిసిసి కిసాన్ సెల్ రాష్ట ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్‌రెడ్డి విమర్శించారు. బుధవారం మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్ (తూంకుంట) లో టిపిసిసి కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్‌రెడ్డి జిల్లా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ జి.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై రాష్ట మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావులు, బిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగ చేస్తున్న విమర్శలను తీవ్రంగ ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి మాట్లాడిన విధానాన్ని మంత్రులు, బిఆర్ఎస్ నాయకులు వక్రీకరించి మాట్లాడటం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగదలను, బలోపేతాన్ని చూసి ఓర్వలేకనే వారు పలు విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. వైఎస్ఆర్ హయాంలో రైతులకు రుణమాఫీ చేసిందని, దళితులకు విద్యుత్ బిల్లుల మాఫీ, రైతులను ఆదుకుంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని, బిఆర్ఎస్ నాయకులు, మంత్రులు మాట్లాడుతుంటే వారి మాటలు దయ్యాలు వేదాలు చెప్పినట్లుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. 10గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్ కోతలు లేకుండ నిరంతరం ఇస్తున్నట్లుగ ఉంటే దేనికైనా సిద్దమేనని, సబ్‌స్టేషన్లలో రోజువారీగ రికార్డులు చూస్తే స్పష్టం అవుతుందని ఈ విషయంలో బిఆర్ఎస్ చర్చలకు సిద్దమా అంటూ జి.వేణుగోపాల్‌రెడ్డి సవాల్ చేశారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. దీనిలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ, తుర్కపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాజయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తలారి భరత్, వార్డుమెంబర్ యు.చంద్రారెడ్డి, గ్రామకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూపాల్, కాంగ్రెస్ నాయకులు ఆర్.మహేందర్, జి.శ్రావణ్, నర్ల మహేశ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## యాద్గార్‌పల్లిలో హరితహారం చెట్లు నరికివేత

**కీసర, జులై12, ప్రభాతవార్త:**



యాద్గార్‌పల్లిలో హరితహారం చెట్లను నరికిన దృశ్యం

యాద్గార్‌పల్లి గ్రామంలో. నిబంధనలకు విరుద్దంగా హరితహారంలో నాటిన సుమారు 4 సంవత్సరాల వయస్సు గల వందల మొక్కలను అర్ధాంతరంగా నరికి వేశారు. యాద్గార్‌పల్లి గ్రామం వెస్ట్ రెవెన్యూ పరిధిలోని శుభం గార్డెన్ ఎదురుగా ఓ వెంచర్ సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో గత నాలుగు సంవత్సరాల క్రితం హెచ్ఎండిఏ లేఔట్ చేశారు. అందులో భాగంగా మొక్కలు నాటారు. మొక్కలన్ని గ్రామ పంచాయతీ కార్మికులు ఉపాధి హామీ పథకం కూలీలు కలుపు తీస్తూ మంచి ఏపుగా పెరిగేందుకు కృషి చేశారు. ఒక్కో మొక్క సుమారు 15 నుంచి 20 ఫీట్ల వరకు ఎత్తులో మంచి వృక్షంలా పెరిగాయి. ఇంతలో ఉన్నట్టుండి ఆ చెట్లను కొందరు అక్రమ పద్దతిలో వంట చెరుకు కోసమే మరి చెట్లు అంటే ఇష్టం లేని మూర్ఖులకు తెలియదు. అర్ధాంతరంగా ఉన్న ఫలంగా చెట్లను నరికి వేశారు. పర్యావరణ ప్రేమికులు గ్రామస్తులు ఇంతటి దురాఘాతానికి పాల్పడిన అక్రమార్కులను వదిలివేయకూడదని అటవీ శాఖ అధికారులతో నష్టపరిహారం అంచా వేయించి చెట్లు వయస్సుకు తగ్గ పెనాల్టీ వేసి జిల్లాలో ఈ విధంగా గ్రామ పంచాయతీ ఉపాధి హామీ కూలీల ద్వారా నాలుగు సంవత్సరాల నుంచి ఏపుగా మంచిగా పెంచిన చెట్లను ఎవరైనా నరికి వేస్తే ఇలాంటి ఫెనాల్టీ ఉంటదని, వారికి తగిన బుద్ది వచ్చేలా చేయాలని గ్రామస్తులు అంటున్నారు.

**గ్రామ పంచాయతీ కార్యదర్శి వివరణ:**

నిబంధలను ఉల్లంగిస్తూ నరికిన చెట్లకు అటవీ శాఖ అధికారులచే పంచనామా చేయించి అక్రమార్కుల తగిన ఫెనాల్టీ వేస్తామని పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా చెట్లు గ్రామ పరిదిలో రోడ్డుకు ఇరువైపులా పెడితే వారికి నరికే హక్కు లేదని చెట్లు ఎవరు పెట్టిన అవి పర్యావరణం కొరకు మంచి ప్రాణవాయువు ఇచ్చేందుకు నాటినవేనని ఎవరైనా ఇల్లు నిర్మాణానికి అడ్డుగా ఉంటే అటవీ శాఖ అధికారుల అనుమతి తీసుకుని వారి సమక్షంలో తొలగించాలని తెలిపారు.

### సమస్యల పరిష్కారానికి పల్లెబాట : జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

**షాబాద్, జూలై 12, ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారానికి పల్లె పల్లెకు పట్నం అవినాష్‌రెడ్డి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లక్ష్మిరావుగూడ, తాళ్లపల్లి, ఏట్లఎర్రవల్లి గ్రామాల్లో పల్లెపల్లెకు పట్నం అవినాష్‌రెడ్డి కార్యక్రమంలో భాగంగా ప్రజాసమస్యలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఆయన ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నరిసింగ్‌రావు, యూత్ మండల అధ్యక్షులు పీసరి సతీష్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ బండ కిట్టు, సర్పంచులు అనిత, పెంటయ్య, నర్సింహ్మారెడ్డి, కృష్ణగౌడ్, ఎంపీటీసీ, నాయకులు నర్సింలు, నరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, జయంత్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

### కేశంపేటలో ఉచిత వైద్య శిబిరం

**షాద్‌నగర్, జూలై 12, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోకవర్గం కేశంపేట మండల కేంద్రంలో బుధవారం షాద్‌నగర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మంది రోగులకు ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వ హించి అవసరం ఉన్నవారికి మందులు అందజేశారు. అనంతరం ఉచిత వైద్య సేవలు అందించినందుకు వైద్య సిబ్బందికి, డాక్టర్లకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో హాస్పిటల్ సిబ్బంది జీవన్, వైద్య సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీని దశల వారీగా అభివృద్ధి చేస్తా



భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జులై11, ప్రభాతవార్త:**

నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో దశల వారిగా అభివృద్ది చేస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో సూర్య ఎన్‌క్లేవ్ నుండి రామక్రిష్ణనగర్ కాలనీ వరకు భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు మున్సిపల్ నిధులు 2 లక్షల 80 వేల రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాలనీలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. ప్రతి వార్డులో మున్సిపల్ నిధులు అభివృద్ది పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు

## రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి మంత్రి మల్లారెడ్డికి లేదు



మేడ్చల్‌లో రోడ్డుపై బైటాయించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మేడ్చల్, జులై 12. ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి మంత్రి మల్లారెడ్డికి లేదని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి అన్నాడు. రేవంత్‌రెడ్డిపై మంత్రి మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టి నాయకులు రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ రాష్ట్ర అదినేతపై లేనిపోని ఆరోపనలు చేస్తూ అమెరికాకు బిక్షం ఎత్తుకోవడానికి వెళ్లాడని చేసి వాఖ్యలు తీవ్రవైన తప్పిదమని ఆరోపించాడు. ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు మంత్రి కేటీఆర్ అమెరికాలో ఉండి ఏంపని చేసి వచ్చాడని ప్రశ్నించాడు. ఇంకోసారి రేవంత్‌రెడ్డిపై ఇలాంటి వాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించాడు. రైతులను 24 గంటల ఉచిత కరంట్ పేరుతో మోసం చేస్తూ తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని అన్నాడు. తమ ప్రభుత్వ మోసాలను కప్పిపుచ్చుకోవడానికి ఎదుటి వారిపై బురద జల్లడం మంచి పద్దతి కాదని అన్నాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు రమణారెడ్డి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్, గౌడవెల్లి సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, నాయకులు బాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మురళి గౌడ్, సంజీవరావు, బుషి. బిపిటి రాజు, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్కీజ్‌గూడ భూముల సమస్యలు పరిష్కార దిశగా చర్యలు : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జులై 12, ప్రభాతవార్త:** యాచారం మండలం మల్కీజ్‌గూడ గ్రామ పరిధిలోని భూముల సమస్యలు ధరణిలో పరిష్కరించేవిదంగా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ధరణి సమస్యలపై జిల్లా కలెక్టర్ హరీష్‌తో ప్రత్యేక సమావేశంలో కూలంకుషంగా చర్చించినట్లు చెప్పారు. ధరణిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముందుగా యాచారం మండలం మల్కీజ్‌గూడ నుండి పరిష్కార చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. మల్కీజ్‌గూడ గ్రామం నందివనపర్తి రెవెన్యూ గ్రామం నుండి విడిపోయినప్పటికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పాత పాసుపుస్తకాలు ఇచ్చి చేతులు దులుపుకుందని అన్నారు. మల్కీజ్‌గూడను ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా అధికారికంగా అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేయకపోడంతో రికార్డులు ఆన్‌లైన్‌ల్లో సమస్యలు తలెత్తాయని వివరించారు. సమస్యలను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకపోయి పరిష్కారానికి నడుంబిగించిమన్నారు. వెంటనే యాచారం మండలం ధరణి సమస్యలు పరిష్కరించి మిగిలిన మండలాల్లో పనులు మొదలు పెడతారని ఎమ్మెల్యే అన్నారు. నెలరోజుల్లోగా నియోజకవర్గంలోని ధరణి సమస్యలు పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ధరణిలో సమస్యలుంటే రైతులు వెంటనే మీసేవాలో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపిపి కృపేష్, నర్మద, జెడ్పిటిసి జంగమ్మ తదితరులున్నారు.

## కార్మికుల విధులు నిర్వహిస్తున్న సర్పంచ్ దూసర రమేష్

**యాచారం, జులై 12 ప్రభాతవార్త**



గ్రామంలో నీటిని వదులుతున్న సర్పంచ్ దూసర రమేష్

తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తుండడంతో సర్పంచ్‌లకు ఇబ్బందులు తప్పడం లేదు. మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో సర్పంచ్ దూసర రమేష్ కార్మికులు నిర్వహించాల్సిన పనులను తానే స్వయంగా నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టిచాకిరీకి విముక్తి కలగాలంటే వారికి కనీస వేతనం ఇవ్వాలని పంచాయితీ కార్మికుల సమస్యపై ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయితీ కార్మికుల్లో అధిక శాతం దళిత, బహుజనులే ఉన్నారని వారిని ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయితీ కార్మికులు లేనిదే గ్రామాలు లేవని వారితోనే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటున్నాయని వారి సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. సంపన్నులకు సంక్షేమ పథకాలు అందించే ప్రజలు నిరుపేదలైన గ్రామపంచాయితీ కార్మికులకు రక్షణ కల్పిస్తూ వారి ఉద్యోగానికి విలువనిస్తూ వారి సంక్షేమానికి కృషి చేయాలన్నారు. లేదంటే ఆందోళన తప్పదని, భవిష్యత్‌లో తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ప్రొటోకాల్ పాటించరా : బిఆర్ఎస్ నాయకులు

**షాబాద్, జూలై 12, ప్రభాతవార్త :**

రాజ్యాంగం కల్పించిన హక్కులను బీఆర్ఎస్ నాయకులు హరిస్తున్నారని ఏట్లఎర్రవల్లి సర్పంచ్ పీసరి అనితాసురేందర్‌రెడ్డి ఆరోపించారు. షాబాద్ మండల పరిధిలోని ఏట్లఎర్రవల్లి సర్పంచ్ పీసరి అనితాసురేందర్‌రెడ్డి ఆరోపించారు. షాబాద్ మండల పరిధిలోని ఏట్లఎర్రవల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి బుధవారం భూమిపూజ చేయడంపై మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ గ్రామ సర్పంచ్‌గా ఉన్న తనకు పిలవకుండా ప్రోటోకాల్ పాటించలేదన్నారు. పార్టీలు వేరైనా గ్రామాభివృద్ది కోసం తాము గ్రామ పంచాయితీ తీర్మాణం ఇస్తేనే సీసీ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యాయని ఆమె తెలిపారు. తమ అనుమతితో మంజూరైన నిధులను పనులకు సైతం సమాచారం ఇవ్వకుండా పనులు ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సాటి ప్రజాప్రతినిధి అయి ఉండి తోటి ప్రజాప్రతినిధికి గౌరవం కల్పించకపోవడం చాలా బాదాకరమన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు ఉన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే

**షాద్‌నగర్, జూలై 12, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మంది నిరుపేదలకు ఆపద సమయంలో ఆదుకునే అప్పన్న హస్తంలా పనిచేస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన పెంటమ్మ కాలుకు చికిత్స కోసం మంజూరైన రూ. 1లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బుధవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి సీనియర్ నాయకుడు రమేష్, గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

## సోమయాగంలో అవబృథ స్నానమాచరించిన భక్తులు



ప్రొద్దుటూరులో జరుగుతున్న అప్తోర్యామ ఉత్కృష్ణ సోమయాగోత్సవాల్లో భాగంగా పవిత్ర అవబృధ స్నానం ఆచరించిన భక్తులు

**శంకర్‌పల్లి, జూలై 12 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూరులో జరుగుతున్న అప్తోర్యామ ఉత్కృష్ణ సోమయాగోత్సవాల్లో భాగంగా బుధవారం నాడు భక్తులు అవబృధ స్నానం ఆచరించారు. ఉదయం ఆరు గంటలకు అతిరిక్తోక శస్త్రం, అవబృథేష్టి, అవబృధస్నానం, మైత్రే వరణ ఆమేక్ష, వైదాతవీయ యాగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రగతి సుధామ ఆధ్వర్యంలో ప్రకృతి మాతా ఫౌండేషన్ ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీ వరకు ఈ యాగం కొనసాగుతుంది. ఈ సందర్భంగా యాగ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ స్నానం ఆచరించడం వల్ల గంగాది తీర్థాల్లో చేసిన పుణ్యఫలం కలుగుతుందని తెలిపారు. ప్రగతి గ్రూప్ చైర్మన్ డా.జిబికె రావు దంపతులు, ప్రగతి గ్రూప్ ఎండి అజయ్ చంద్ర దంపతులు, కుటుంబ సభ్యులు, ఇంకా యాగానికి విచ్చేసిన భక్తజనం అవబృధ స్నానం ఆచరించారు. ఈ స్నానం యాగం చివరి రోజు చేస్తే యాగ ఫలంతో పాటు యాగం సంపూర్ణం చేసిన ఫలం కలుగుతుందని వేద పండితులు తెలిపారు.

### గురుకుల పాఠశాలలో తాత్కాలిక అధ్యాపకుల నియామకం

**మొయినాబాద్, జూలై 12 ప్రభాతవార్త:** చేవెళ్ల గురుకుల పాఠశాలలో తాత్కాలిక పద్ధతిన బోధన చేయుటకు అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తున్నట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి. మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామ సమీపాన ఎస్‌వి ఇంజినీరింగ్ కాలేజీలో ఈ నెల 13వ తేదీ గురువారం నిర్వహించబడుతున్న డెమోకి ఆసక్తి ఉన్న అభ్యర్థులు హాజరుకావాలని సూచించారు. చేవెళ్లలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు అధ్యాపక ఖాళీలను నియమిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పిజి, బిఈడి ఉన్న అభ్యర్థులు ఈ డెమోకి హాజరు కావాలని తెలిపారు. మ్యాథ్స్ జెఎల్‌కి జీతం రూ.23,400, పిజిటి మ్యాథ్స్‌కి, పిజిటి సోషల్, పిజిటి సైన్స్ టీచర్‌కు రూ.18,200, లైబ్రేరియన్‌కు రూ.14,000 వేతనం చెల్లించబడుతుందని ఆ ప్రకటన స్పష్టం చేసింది. మిగిలిన వివరాలు కావాల్సిన వారు మొబైల్ నెం.7995010635, 8978815827కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని తెలిపారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం



**తలకొండపల్లి జూలై12,ప్రభాతవార్త :** ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి స్కూళ్లను బందు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఆదర్శ్ యాదవ్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో మరియు జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రతి ఒక్క విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, దస్తులు,అందించాలి పాఠశాలలో పారిశుధ్య కార్మికులని నియమించాలి,మన ఊరు-మన బస్తీ పథకంలో అన్ని ప్రభుత్వ పాఠశాలను చేర్చాలని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క యూనివర్సిటీలలో విసిలను నియమించాలని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్‌మెంట్ ,స్కాలర్‌షిప్ ఫీజులను విడుదల చేయాలని రాష్ట్రంలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లకు సొంత బిల్డింగ్లను నిర్మించాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంధు పిలుపునిచ్చారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



మొక్కలు నాటుతున్న సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి

**కడ్తాల్,జులై 12 ప్రభాతవార్త :** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా బుధవారం ఎన్‌హెచ్ఎఐ వారు దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఎన్‌హెచ్ఎఐ నిర్వహణ అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి కడ్తాల్ సర్పంచ్, గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్డు విభాగినిపై మొక్కలు నాటారు. ఒకేరోజు దేశ వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటడం లక్ష్యంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయాలు, జాతీయ రహదారుల వెంబడి, టోల్ ప్లాజాల వద్ద ఉన్న తోటల వంటి స్థలాలలో మొక్కలు నాటడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నట్లు సర్పంచ్ తెలిపారు. మొక్కలు నాటడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు అశోక్, బిక్షపతి, ఎన్‌హెచ్ఎఐ ఆర్ఈ గంగాధర్, కాంట్రాక్టర్ సర్వేష్, ఆమర్త్యసేన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

**శంకర్‌పల్లి, జూలై 12 ప్రభాతవార్త:** టంగుటూరు గ్రామం నుంచి మోకిలా వెళ్లేదారిలో నిర్మాణం జరుగుతున్న వంతెన పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్రిడ్జి పనుల పురోగతిని అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక సూచనలు చేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, అవసరమైతే ఇంకా అదనంగా బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మాణ పనుల సందర్భంగా కార్మికులకు ఏ ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం కావడం వల్ల త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు.



నిర్మాణం జరుగుతున్న వంతెన పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆకస్మిక తనిఖీ



నందిగామలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



తలకొండపల్లిలో నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



ఆమనగల్లులో నిరసన వ్యక్తం చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



రామన్నగూడ గ్రామంలో బుదవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబోమ్మను దగ్ధం చేసున్న రామన్నగూడ సర్పంచ్ లావణ్యశంకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

# రైతులపై కక్ష సాధిస్తున్న కాంగ్రెస్

#### శంకర్‌పల్లి మండలంలో..

**శంకర్‌పల్లి, జూలై 12 ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న కరెంటు కష్టాలు కెసిఆర్ పాలనతో తొలగిపోయాయని, విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని పలువురు బిఆర్ఎస్ నేతలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అన్న సంగతి తేటతెల్లమైందని తెలిపారు. బుధవారం మోకిలా, మిర్జాగూడ గ్రామాలలో, ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్‌చారి, ఒగ్గు అంజయ్యతో కలిసి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సభావత్ రాజు నాయక్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, మిర్జాగూడ గ్రామ సర్పంచ్ గౌండ్ల రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో కరెంటు కష్టాలు వర్ణనాతీతమని అన్నారు. రేవంత్‌రెడ్డి రైతులను ముంచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి రైతులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయాన్ని సిఎం కెసిఆర్ పండుగ చేస్తుంటే రైతు వ్యతిరేక విధానాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్‌ను పాతర వేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఫరీద్, మండల బిసి సెల్ అధ్యక్షుడు మన్నె లింగం ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

#### నందిగామ మండలంలో...

**నందిగామ జూలై12,ప్రభాతవార్త :** రైతులకు మూడుగంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం నందిగామ మండల కేంద్రంలో రైతు వ్యతిరేకి రేవంత్ వ్యాఖ్యలను నిరసిస్తూ పాత జాతీయ రహదారిపై దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యాలపై తీవ్రస్థాయిలో మండిపడారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఈశ్వర్,తుప్పుడు కృష్ణ,నాయకులు దార సురేష్,తుప్పుడ నర్సింహ్మా,గుంసై,శివ్వగల రమేష్, ఎర్రగారి రమేష్,కొర్న నర్సింలు,రైతులు,తుప్పుడు శ్యామయ్య,ఎర్రిగారి కృష్ణ,గడ్డల శ్రీశైలం,నేరేళ్ల బాల్ రెడ్డి,జాంగారి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

#### తలకొండపల్లి మండలంలో

**తలకొండపల్లి జూలై12,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రాష్ట్రంలో రైతులందరికి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులకు కళ్లు మండుతున్నాయని విమర్శించారు. అనంతరం బిఆర్ఎస్ కార్యకర్తలు తలకొండపల్లి నుంచి ఆమనగల్ వెళ్లే బస్టాండ్‌లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు,జిల్లా కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,రైతు కమిటీ అధ్యక్షుడు నరసింహ,మాజీ అధ్యక్షుడు, దశరథ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

#### ఆమనగల్లు మండలంలో...

**ఆమనగల్లు, జూలై12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమలవుతున్న 24గంటల ఉచిత కరంటు సరఫరాపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తూ ఆయన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రశాఖ పిలుపుమేరకు ఆమనగల్లు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహించింది. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేసి ఆపార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బుధవారం పట్టణంలోని జాతీయ రహదారిపై గల రాజీవ్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టగా పార్టీ సీనియర్ గోలి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ అనురాధపత్యానాయక్, వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, పట్టణ అధ్యక్షుడు పత్యానాయక్ ఆధ్వర్యంలో నిరసనకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరైనారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్న విషయాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి ఉచిత కరంటు సరఫరాపై వ్యతిరేక వ్యాఖ్యలు చేశారన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు నిట్టనారాయణ, ఎంపిటీసీలు దోనాదుల కుమార్, సరితపంతునాయక్, సర్పంచు మల్లమ్మయాదయ్య, నాయకులు టి. రామకృష్ణ, సయ్యద్ ఖలీల్, ఉపసర్పంచ్ ప్రశాంత్‌నాయక్, సురమళ్ళ సుభాష్, డైరెక్టర్ రమేశ్‌నాయక్, గణేశ్‌నాయక్, వడ్డెమోని శివకుమార్, వెంకటయ్య, రంజిత్, జంతుక అల్లాజీ, యాదగిరి, రమేశ్, రైసల్, పరమేశ్, విజయ్, క్రాంతి, సుమన్, కేశవులు, అరుణ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

#### కందుకూరు మండలంలో..

**కందుకూరు, జులై 12, ప్రభాతవార్త:** తెలంగాణ రైతులకు 24 గటల విద్యుత్ అవుసరం లేదనడం బాద్యతా రాహిత్యమని రైతుల పట్ల ఆయనకు ఉన్న అవగాహన లోపబూయిష్టమని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నె జయేందర్‌లు విమర్శించారు. దశాబ్దాల కాలంపాటు రాష్ట్రాన్ని దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ రైతుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని నేడు కేసిఆర్ రైతు పక్షపాతిగా నిలిచారని వారి అభివృద్ధికి పాటుపడుతుంటే 24 గంటల కరంటు దండగని ప్రకటించడం బిజెపి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించాలని కుట్రలు చేయడం రైతుల పట్ల వారికి ఉన్న ద్వేశాన్ని వెల్లగక్కు తున్నారని పేర్కోన్నారు. ఈ విషయంలో కాగ్రెస్ పార్టీ రైతులకు బేషరతుగా క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

#### షాద్‌నగర్ మండలంలో...

**షాద్‌నగర్, జూలై 12, (ప్రభాతవార్త) :** రైతులకు 24 గంటల కరెంటు అవసరం లేదంటు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యాలను నిరసిస్తూ షాద్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళనలు, రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆదేశానుసారంగా బుధవారం షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఆయా మండలాల్లో , పట్టణ ముఖ్యకూడలీలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలో ఎంపీపీ రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఆయా కార్యాక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వక్రీకరించారు



బిఆర్ఎస్ ప్రభుత్వం రెచ్చగొడుతున్నందుకు నిరసనగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొయినాబాద్ చౌరస్తాలో చేపట్టిన భారీ ధర్నా, రాస్తారోకో.



నందిగామ విద్యుత్ సబ్ స్టేషన్ ముందు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ శవయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

#### మొయినాబాద్ మండలంలో...

**మొయినాబాద్, జూలై 12 ప్రభాతవార్త:** రైతులను 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని టిపిసిసి సభ్యుడు షాబాద్ దర్శన్, సీనియర్ నాయకుడు తమ్మాలి మాణయ్య ఆరోపించారు. పెంచిన భారీ విద్యుత్ చార్జీలకు, రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం రెచ్చగొడుతున్నందుకు నిరసనగా బుధవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొయినాబాద్ చౌరస్తాలో భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సహకార సంఘం చైర్మన్ చంద్రరెడ్డి, ఎంపిటిసిలు పట్నం రామ్‌రెడ్డి, కేబుల్ రాజు, మాజీ సర్పంచ్‌లు రాములు, వాసుదేవ్, మాజీ ఎంపిటిసి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ కావలి రమేష్, జిల్లా నాయకులు జంగారెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొక్క వెంకట్‌రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు రియాజుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు మర్రి రవీందర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, నియోజకవర్గం ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

#### నందిగామలో మండలంలో..

**నందిగామ జూలై12,ప్రభాతవార్త :** విద్యుత్ కొనుగోళ్ల అక్రమార్కులపై రైతులకు సరఫరా కాని నాణ్యమైన విద్యుత్ గురించి అమెరిక సభలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ నాయకులు వక్రీకరించి ప్రచారం చేస్తూన్నారని నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు యాదవ్ ,కొత్తూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హారినాథ్ రెడ్డిలు మండిపడ్డారు.బిఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ బుధవారం ఉమ్మడి పారిశ్రామిక వాడలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను శవయాత్ర చేసి నందిగామ విద్యుత్ సబ్ స్టేషన్ గేటు ముందు దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల,ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఉత్తేజాన్ని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని బిఆర్ఎస్ పార్టీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ,దేపల్లే కుమార్ స్వామి గౌడ్,నందిగామ సింగిల్ విండో వైస్ చైర్మన్ రజిని కాంత్,నాయకులు జంగయ్య గౌడ్,కృష్ణా రెడ్డి,పసుల బుచ్చయ్య,పిట్టెల రాములు,చాకలి నర్సింలు,బొమ్మగళ్ల నర్సింహ్మ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్,రూప్ సింగ్,తీగాపూర్ ఆంజనేయులు,జ్ఞానేశ్వర్ ,జి.శ్రీశైలం,చేగూరు రాజశేఖర్,మంకాల శ్రీశైలం,శాములయ్య,పాండు,వడ్డే శ్రీను,సుమన్,సప్పిడి మహేశ్,జంగయ్య,తడకల జంగయ్య, ఉమ్మెంతాల అంతయ్య,చిందం నర్సింలు,డి.మల్లేష్ గౌడ్, ఎంబడి ఆంజు యాదవ్,మేకొంండ రామస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

#### ఆమనగల్లు మండలంలో..

**ఆమనగల్లు, జూలై12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధాలను ప్రజలు ఎండగడుతుండడంతో వారి దృష్టికి మరల్చడానికి బీఆర్ఎస్ పార్టీ కుట్రకు తెరలేపిందని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఉచిత కరంటు విధానంపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వం వక్రీకరించి ప్రజలను తప్పుదోవపట్టించేందుకు పన్నాగం చేస్తుందని ఆయన విమర్శించారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలోని విద్యుత్ ఏడిఏ కార్యాలయ ఆవరణలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీరును నిరసిస్తూ ఆంధోళన కార్యక్రమం నిర్వహించింది. పార్టీ జెండాలు చేతబట్టి బీఆర్ఎస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. నిరసన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు మండ్లి రాములు, బిచ్యనాయక్, ఎంఏ ఖలీల్, కృష్ణానాయక్, వస్పుల శ్రీశైలం, అలీమ్, హీరానాయక్, ఖాదర్, జహంగీర్, జవహర్‌లాల్, రాజేందర్, వస్పుల శ్రీకాంత్, రాజశేఖర్, ఫరీద్, శ్రీధర్ నాయక్, కృష్ణయ్య, బాబా, మహేశ్, తులసీరామ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

#### కందుకూరు మండలంలో...

**కందుకూరు, జులై 12, ప్రభాతవార్త:** ఉచిత కరంటు పేరుతో కేసిఆర్ ప్రభుత్వం రైతులను మొసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అంధోళన అధ్వర్యంలో నిరసన కార్యనక్రమాన్ని చేపట్టింది. బుదవారం మండల పార్టీ అధ్యక్షులు క్రిష్ణానాయక్ అధ్యక్షతన మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ముఖ్య మంత్రి కేసిఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్య క్రమంలో జెడ్పి మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి నాయకులు దంతోజు నరసింహ్మాచారి, యూత్‌నాయకులు వెంకటేష్‌గౌడ్, మైనారిటీ చేర్మెన్ సయ్యద్ అజీజ్, జిల్లా ప్రధానకార్యదర్శి బొక్క భూపాల్‌రెడ్డి, కత్తులు వెంకటే ష్, వినోద్‌చారి, గణేష్, సురేందర్, అంజనేయులు, జగదీష్, గుండ్ర సుదాకర్‌రెడ్డి, బాబు, సరికొండ జగన్, శ్రీకాంత్‌రెడ్డి, పాండురంగారెడ్డి, జంగయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

#### షాబాద్ మండలంలో...

**షాబాద్, జూలై 12, ప్రభాతవార్త :** బీఆర్ఎస్‌కు బీజేపీ బీ టీం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించి, అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ..... బీఆర్ఎస్‌కు బీజేపీ బీ టీం అని మరోసారి నిరూపితమైందన్నారు. తానా సభలలో రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరిస్తూ రైతులకు కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇవ్వదని నేడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులకు ఉచిత విద్యుత్ రాజశేఖర్‌రెడ్డి హయంలో ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని, అవినీతి ప్రభుత్వానికి చరమగీతం పాడాల్సిన అవసరం వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ది చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, మహిళా అధ్యక్షురాలు అశ్విని, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు దేశమొళ్ల ఆంజనేయులు, రవీందర్, బుచ్చయ్య, ఆంజనేయులుగౌడ్, ఖుద్దూస్, అశ్వక్‌అలీ, ప్రభాకర్‌రెడ్డి, చంద్రయ్య ఉన్నారు.



కందుకూరు కరెంటు అఫీస్ వద్ద కెసిఆర్ దిష్టి బొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ



సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మదను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## విద్యాసంస్థల బంద్ విజయవంతం



ఆమనగల్లులోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల తరగతులను బహిష్కరిస్తున్న నిరసనకారులు

**ఆమనగల్లు, జూలై12, ప్రభాతవార్త:** విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలనే ప్రధాన డిమాండ్‌తో వామపక్ష విద్యార్థి సంఘం పిలుపుమేరకు చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అరుణ్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బంద్ పురస్కరించుకుని ప్రైవేటు పాఠశాలలు ముందస్తుగా పాఠశాలలకు సెలవు ప్రకటించగా, ప్రభుత్వ పాఠశాలల వద్దకు వెళ్లి తరగతులను బహిష్కరించారు. ఈసందర్బంగా అరుణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు సకాలంలో అందజేయాలని కోరారు. విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని అరుణ్ చెప్పారు. కార్యక్రమంలో ఆదర్శ్, పవన్, వినోద్, సురేష్ ఉన్నారు.

#### యాచారం మండలంలో

**యాచారం, జూలై 12 ప్రభాతవార్త :** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ పిలుపులో భాగంగా యాచారం పరిధిలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు విప్లవ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడిచినా కూడా ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల మెరుగుపడిన పరిస్థితి ఎక్కడా లేదన్నారు. అదే కాకుండా ఉన్నటువంటి పాఠశాలల్లో సరిపడా విద్యార్థులు లేరని 400కు పైగా పాఠశాలలను మూసివేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేసు_న్నా ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్న టువంటి విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, కెజి టు పిజి ఉచిత విద్య అమలు చేయాలని మన ఊరు - మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింప ˇజేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వం వసతి గృహాలకు సరిపడా నిధులు కేటాయించి మౌలిక వసతులను ఏర్పా టు చేయాలన్నారు. పె ండింగ్‌లో ఉన్న ఫీజురీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాల ని డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులను సమీక్షించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వికాస్, వంశీ, భగత్, శేఖర్, రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యాచారం మండలంలో పందుల బెడద



ఇళ్లలోకి స్వైరవిహారం చేస్తున్న పందుల దృశ్యం

**యాచారం, జూలై 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మాల్, నందివనపర్తి, మేడిపల్లి, గునగల్, యాచారం గ్రామాల్లో పందుల బెడదతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఓ యువకుడు తమ ఇంట్లోకి పందులు వస్తున్నాయని సోషల్ మీడియాలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గ్రామాల్లో పందులు స్వైరవిహారం చేస్తూ ఇంట్లోకి వస్తున్నాయని, వ్యవసాయ పంటలను నాశనం చేస్తున్నాయని, పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందుల స్వైరవిహారాన్ని తట్టుకోలేక పోతున్నామని స్థానికులు, ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరికి సమీపంలో ఉన్న పంటల పొలాలను సైతం పందులు చిందర వందర చేస్తున్నాయని వాపోతున్నారు. ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తి_నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు.

### విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవంలో అన్నదానం చేసిన జడ్పీటీసీ

**షాద్‌నగర్, జూలై 12, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న బొడ్రాయి, మైసమ్మ దేవతా విగ్రహాల ప్రతిష్టాప కార్యక్రమంలో బుధవారం జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో గత మూడు రోజులుగా విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయని, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులను చెల్లించుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలోని ఆడపడుచులంతా కలిసి బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలను సమార్పించారని, కన్నుల పండుగా విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ బుజ్జి రామచంద్రనాయక్, ఉప సర్పంచి అబ్బి సుందరయ్య, మాజీ సర్పంచి శివయ్య, పి.లక్ష్మీనారాయణ, కె.నర్సింలు, పకీరగౌడ్, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## బహిరంగ వేలం పాట

**కడ్తాల్,జులై 12 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ ఆలయం వద్ద బుధవారం కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు, వాహనపూజ రసీదు సేకరించు హక్కులకు బహిరంగ వేలం నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ సిరోలిపంతు, ఈఓ స్నేహలత, సూపర్‌వైజర్ ఆఫీసర్ మురళీకృష్ణ సమక్షంలో వేలాన్ని ఏర్పాటు చేశారు. కొబ్బరికాయలు అమ్ముకునే హక్కును రూ. 38.9 లక్షలకు అమ్రూనాయక్, వాహనపూజ రసీదు పొందే హక్కును రూ. 12.42 లక్షలకు పురంసింగ్ దక్కించుకున్నారు. వేలం ద్వారా వచ్చిన నగదును ఆలయ బ్యాంక్ ఖాతాలో జమచేసి ఆలయ అభివృ ద్ధి, భక్తుల సదుపాయాల కల్పనకు ఖర్చు చేయనున్నట్లు ఈఓ స్నేహలత తెలిపారు.

## నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు

**మొయినాబాద్, జూలై 12 ప్రభాతవార్త:** మొయినాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏవి రంగాను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాచకొండ కమిషనరేట్ నుంచి ఏవి రంగా మొయినాబాద్‌కు బదిలీపై వచ్చారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. మొయినాబాద్ మండల నాయకులు చిలుకూరు మాజీ ఎంపిటిసి మహ్మద్ మక్బుల్, ఎనకపల్లి గ్రామ గౌడ సంఘం వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి ఆంజనేయులు గౌడ్, హిమాయత్‌నగర్ గ్రామ మాజీ వార్డు సభ్యుడు దాస్, వెంకటేశ్, శ్రీపాల్‌రెడ్డి తదితరులు సిఐని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సిఐ రంగ మాట్లాడుతూ సంఘ విద్రోహక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా చర్యలు తప్పవని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు.

## సంఘం రాజును పరామర్శించిన వేణుగోపాల్

**యాచారం, జూలై 12 ప్రభాతవార్త**

యాచారం మండల పరిధిలోని నానక్‌నగర్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు సంఘం రాజు సోదరుడు సంగెం స్కైలాబ్ ఇటీవల మృతి చెందడంతో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యదర్శి ముదుపు వేణుగోపాల్, నియోజకవర్గ యూత్ వింగ్ రమేష్(టిల్లు), మాజీ జడ్పీటిసి రామచంద్రయ్య, పలువురు నాయకులు రాజును ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### బుస్సు రఘునాథ్ మృతి పట్ల నివాళులర్పించిన క్యామ మల్లేష్

**యాచారం, జూలై 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గునగల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బుస్సు రఘునాథ్ మృతి పట్ల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ బుధవారం వారి నివాసానికి చేరుకుని ఆయన పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రాజేందర్‌రెడ్డి, గడ్డమల్లయ్యగూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్‌రెడ్డి, ముజకీర్ తదితరులు పాల్గొన్నారు.

